## ఉల్లి రైతులను ఆదుకునేందుకు.. సీఎం అన్నివిధాలా కృషి చేస్తున్నారు

**: రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు



నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

- పారిశుద్య పనులను పరిశీలించిన మంత్రి



**బనగానపల్లె, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఉండేలా ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి అదేశించారు. శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్య క్రమంలో భాగంగా మండల పరిధిలోని ఇల్లూరు కొత్తపేట గ్రామంలో అంగన్‌వాడీ పాఠశాల, డ్రేనేజీ నిర్మాణ పనులు అకస్మికంగా తనిఖీచేసి జరుగుతున్న డ్రైనేజి పనుల నాణ్యతను పరిశీలించారు. ఈసందర్భంగా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజనీర్లకు సూచించారు. అనంతరం అంగన్‌వాడీ పాఠశాలలో 100 శాతం చిన్నారులు హాజరయ్యేలా సిబ్బంది తమవంతు చేయాలని అదేశించారు. గ్రామప్రజలతో మమేకమై సమస్యలను అడిగితెలసుకొని సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో అయా శాఖల అధికారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అడవిశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు.. కన్నీటి కష్టాలే..!

- పత్తి రైతులకు నిరాశ మిగిలిన భారీ వర్షాల ప్రభావం
- లక్షల పెట్టుబడి పెట్టి ముందస్తు కౌలు ఇచ్చిన.. రైతులకు దిక్కెవరు
- నీటమునిగిన మొక్కజోన్న పంట.. కౌలు రైతుకు అధిక నష్టం
- నష్టపోయిన ప్రతి కౌలు రైతుకు ప్రభుత్వమే నష్ట పరిహారం చెల్లించాలి





**ఆత్మకూరు, సెప్టెంబర్20, ప్రభాతవార్త:**

అతివృష్టి వర్షాలతో కౌలు రైతులకు కన్నీటి కష్టాలే మిగిలాయి. అధిక వర్షాలతో అప్పులు చేసి ముందస్తు కౌలు చెల్లించి రైతన్నలకు ఎడతెరపి లేని వర్షాలతో చివరకు కన్నీటి చుక్కలే మిగులుతున్నాయి. తెచ్చిన వడ్డీలు కట్టలేక కళ్లెదుటనే చేతికి వచ్చిన పంట భారీ వర్షాలతో నష్టపోతు రైతన్నలు ప్రకృతితో అడుగడుగున నష్టమే వాటిలుతుంది. భారీ వర్షాలకు నష్టపోయిన కౌలు రైతులకు ప్రభుత్వమే రూ.30 ఎకరాకు చెల్లించాలని కౌలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలోని వాకిటిపేటలో నివాసం ఉంటున్న కౌలు రైతు హుసేన్‌బాష 14 ఎకరాలలో పత్తిపంట సాగు చేశారు. భారీ వర్షాలు పడడంతో పిందె పూత పురుగు పట్టి పత్తివచ్చే సమయంలో కాయ కుళ్లిపోవడంతో రైతు కన్నీరు మున్నీరు అవుతున్నారు. దాదాపు సేద్యాలకు, మందులకు, కౌలుకు ఇప్పటి వరకు దాదాపుగా రూ.6లక్షలు నష్టం వాటిలిందని రైతు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా రూ.2లక్షలు కౌలు చెల్లించి ప్రతి ఎకరాకు రూ.60 నుంచి రూ.25వేలు ఖర్చు వస్తుందన్నారు. ప్రభుత్వం కౌలు రైతుల కష్టాలను గుర్తించి నష్టపోయిన పత్తి రైతుకు రూ.30వేలు ఎకరాకు చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలని రైతు ఆవేదన చెందుతున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి కౌలు రైతుగా తమ కుటుంబాని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం లక్షల పెట్టుబడి పెట్టి చెట్టుకున్న పత్తికాయాలు కుళ్లిపోయి పత్తి వచ్చే సమయంలో భారీ ఎత్తున్న నష్టం వాటిలుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వమే కౌలు రైతులను ఆదుకోని నష్టపరిహారం చెల్లించే విదంగా ముందుకు రావాలని అన్నారు.

గత 15 సంవత్సరాలుగా కౌలు రైతుగా కుటుంబ జీవనం రైతు మాసుం బాష... కుటుంబ పోషణ కోసం గత 15 సంవత్సరాలుగా భూమిని కౌలుకు తీసుకోని మొక్కజోన్న పంట సాగు చేస్తున్నానని పట్టణంలోని రాజావీదికి చెందిన మాసుం బాష శనివారం మొక్కజోన్న కౌలు పొలంలో నష్టపోయిన పంటను మీడియాకు చూపించి కన్నీరు మున్నీరు అయ్యారు. ఎకరాకు రూ.10వేలు చొప్పున ముందస్తు కౌలు చెల్లించి 8 ఎకరాలు భూమిని సాగు చేస్తున్నారని అన్నారు. దాదాపు ఇప్పటి వరకు రూ.3లక్షల నుంచి రూ.4లక్షల వరకు నష్టం వాటిలిందని మాసుం బాష వాపోయారు. అధిక వడ్డీలు అప్పులు చేసి కౌలు పొలం సాగు చేసుకుంటూ కుటుంబాని జీవనం చేస్తునని అన్నారు. కౌలు రైతులకు మొక్కజోన్న సాగు చేసిన ప్రతి రైతులకు ఎకరాకు రూ.25నుంచి రూ.30వేలు చెల్లించాలని తెలిపారు. భారీ వర్షాలతో నష్టపోతున్న రైతన్నలకు ప్రభుత్వమే ఆదుకోని కౌలు రైతులకు అండగా నిలిచే విదంగా అధికారులు, పాలకులకు చొరవ తీసుకోవాలని వివరించారు. ఈ భారీ వర్షాలలో మొక్కజోన్న, వరి, మినుము, మిరప, పత్తితో పాటు ఇతర పంటలు ఎంతో మంది నష్టపోయి అప్పులు ఊబిలో కూరకపోయారని కౌలు రైతు వివరించారు.

## వరదల్లో ఇరుక్కున్న బస్సు..

: సురక్షిత ప్రదేశానికి చేరుకున్న ప్రయాణికులు



**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

ఉయ్యాలవాడ మండలంలో గత నాలుగురోజుల నుంచి కరుస్తున్న వర్షాలకు రూపనగుడి చెరువు నిండి జమ్ములమడుగు నుంచి కోవెలకుంట్లకు వెళ్లె రహదారిలో రోడ్డుపైకి భారీగా వరదనీరు చేరడంతో ఆమార్గం గుండా వెళ్లె బస్సు ఎటువెళ్లలేక మార్గమధ్యలోనే నిలిచిపోయింది. బస్సులో మొత్తం 24 మంది ప్రయాణికులున్నట్లు అధికారులు ఉయ్యలవాడ మండల తహాశీల్దార్‌ప్రసాద్ బాబు, ఎస్ఐ రామిరెడ్డిలు తెలిపారు. వరదల్లో ఇరుక్కుపోయిన ప్రయాణికులందరిని జేసిబి సహాయంతో ఒడ్డుకు చేర్చగా ప్రయాణికులు అందరు సురక్షిత ప్రదేశానికిచేరుకున్నాక ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు ప్రజలకు వంతెనలపై ప్రయాణించరాదని వరదప్రభావం తగ్గేవరకు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా హెచ్చరించారు.



## కోకనట్ షెడ్డర్‌ను ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్



**నంద్యాల, సెప్టెంబరు 20,ప్రభాతవార్త**

నంద్యాల పట్టణంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రన్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖమంత్రి ఎన్ఎండి.ఫరూక్,జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి కోకనట్ షెడ్డర్ యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రతను కాపాడేందుకు, పర్యావరణాన్ని రక్షించేందుకు కొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. పట్టణంలో వాడిన కొబ్బరి బొండాలను పారిశుద్ధ్యకార్మికుల ద్వారా సేకరించి కోకనట్ షెడ్డర్ ద్వారా వాటిని చిన్నముక్కలుగా చేసి ఎరువు తయారుచేయడం ప్రారంభించామని,ఈ విధానం ద్వారా చెత్తాచెదారం తగ్గించడమే కాకుండ వ్యవసాయం, ఉద్యానవనాలకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని వారు వివరించారు. పట్టణంలో ఉత్తత్తి అయ్యే యూజ్డ్ కొబ్బరి బొండాలను ఇప్పటివరకు చెత్తగాపారేయడం వల్ల డ్రైనేజిలు మూసుకుపోవడం,పరిశుభ్రత సమ్యలు తలెత్తుతున్నాయని, ఇకపై ఈ యంత్రం సాయంతో వాటిని ఉపయోగకరంగా మలచుకోవచ్చునని వారు తెలిపారు. అనంతరం మంత్రి, కలెక్టర్‌లు మొక్కలు నాటారు.

## దొంగలను పట్టే పోలీసే.. దొంగోడయ్యాడు..!

- సీజ్ చేసిన బైక్‌లను విక్రయించి పట్టుపడిన ఖాకీ ..!
- నేరానికి పాల్పిడిన కానిస్టేబుల్ సస్పెన్షన్
- విచారణ కొనసాగుతోంది - సి.ఐ తబ్రేజ్ వివరణ





**కోడుమూరు,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

దొంగలను పట్టుకోవాల్సిన పోలీస్సే .. దొంగోడయ్యాడన్న సంఘటన శనివారం కోడుమూరు పట్టణం లో పెను సంచలనం రేకితించింది. ఈ సంఘ టన స్థానిక ఎలక్ట్రానిక్, సోషల్ మిడియాలల్లో హల్‌చల్ కావడంతో ప్రతి ఒక్కరికి చర్చనీయాంశంగా మారింది. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సి న పోలీసులే నేరాలకు పాల్పడితే ఇక తమ ఆస్తులకు దిక్కెవరని స్థానికులు పోలీసుల నిర్వాహకంపై పెదవిరుస్తున్నారు. వివరాలోకి వెలితే ... స్థానిక పోలీసు స్టేషన్‌లో వివిధ కేసుల కింద పట్టుపడిన ద్విచక్ర వాహనాలకు ఇదే పోలీస్ స్టేషన్‌లోనే పనిచేసే జగధీష్ అనే కానిస్టేబుల్ తప్పుడు రికార్డులను చూపించి ఇతరులకు విక్రయించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం గమనార్హం. ఇలా తాను చేసిన దొంగతనం బయటకు రాదనుకునే ధీమాతోనేమో .. ఇలాగే మరో నాలుగు బైక్‌లను విక్రయించినట్లు సమాచారం. ఈ విధంగా విక్రయించిన బైక్‌లు బయట తిరుగుతున్నడంతో వాటిని చూసిన అసలు బైక్ ఒనర్లు ఖంగుతిన్నారు. దీంతో ఈ విషయంపై వెంటనే స్థానిక పోలీసు అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో ఆ కానిస్టేబుల్ చేసిన నేరం బయటపడింది. ఆ తరువాత పోలీసు అధికారుల విచారణలో వాస్తవాలను పోలీసు అధికారులు గుర్తించారు. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న ఆ ఖాకీ గతంలో కూడా పలు నేరాలకు పాల్పడినట్లు పోలీసు రికార్డుల్లో ఉన్నట్లు తెలిసింది. నిరంతరం ప్రజలకు రక్షణ కల్పించాల్సి న రక్షక భటుల విధి విధానాలు గాడితప్పుతున్నాయి. ఇలాంటి వాటిపై జిల్లా పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలు కొరవడడం వల్లే ఇందుకు కారణమవుతున్నాయన్న విషయాలు సర్వత్రావ్యక్తం అవుతున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రజల ఆస్తులకే శఠగోపం పెట్టి నేరానికి పాల్పడిన ఆ కానిస్టేబుల్ నేరస్థుల జాబితాలో ఎక్కిన అతినిపై చట్ట పరంగా తీసుకునే చర్యలు కూడా కఠినంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

**కోడుమూరు సి.ఐ తబ్రేజ్ వివరణ :**

కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేసే జగధీష్ బైక్ విక్రయాల నేరానికి పాల్పడిన అతనిని సస్పెన్సన్ చేసినట్లు కోడుమూరు సి.ఐ తబ్రేజ్ తెలిపారు. అంతే గాక అతనిపై విచారణ కొనసాగుతుందని స్థానిక విలేఖరులకు వివరణ ఇచ్చారు.

# చెరువులు నీటితో.. నింపండి

**భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**





**కర్నూలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

జిల్లాలోని మిగిలిన 206 చెరువులు నీటితో నింపటానికి చర్యలు తీసుకోవాలి అని భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఇరిగేషన్ శాఖ సమీక్షా సమావేశంలో సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంకాలం జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ సమీక్షా సమావేశం నిర్వహించి ప్రాజెక్టుల పురోగతి, సాగునీటి సదుపాయాలు, నిల్వలు, నీటి పంపిణీ కి సంబంధించిన ప్రణాళికలు, మరియు కావలసిన ఏర్పాట్లపై వివరంగా ఆరా తీశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రముఖ నీటి వనరుల ప్రాజెక్టులు వేదవతి, క్రిష్ణగిరి, గుండ్రేవుల, గాజులదిన్నె కోసిగి, పందికోన( పత్తికొండ ) , హాలహర్వి, మొలగవల్లి , హెచ్ఎన్ఎస్ఎస్, టి బి ఎల్ ఎల్ సి మొదలగు ప్రాజెక్టులు వాటి వివరాలు, నీటి లభ్యత ,ఆయకట్టు, మిగిలిన సర్వే పనులు, చెల్లించవలసిన మొత్తాలు మొదలగు విషయాల పై వివరంగా ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ముఖ్యంగా అవార్డు అయిన భూములకు ఎంత సొమ్ము చెల్లించాలి అన్న విషయాలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మరియు ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో చేసిన ఒక నివేదికను వెంటనే సమర్పించ వలసిందిగా ఆదేశించినారు. జిల్లాలో హెచ్ ఎన్ఎస్ఎస్ ద్వారా నింపుతున్న 40 ట్యాంకులుకు అదనంగా మిగిలిన 206 చెరువులను నింపడానికి తీసుకోవలసిన చర్యలను , ఖర్చు వివరాలను నివేదిక ద్వారా వెంటనే తెలియపరచవలసిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాలను పెంచడానికి అన్ని చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూపరిండెంట్ ఇంజనీర్ బాలచంద్రా రెడ్డి, ఎస్ఈ ఆర్ డబ్లు ఎస్ మానోహర్ ,హెచ్ ఎన్ ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య,ఎస్ డి సి లు వెంకటేశ్వర్లు, అనూరాధ , ఇంజనీర్లు ప్రసాద్, గుణకర్ రెడ్డి , రామ కృష్ణ, యునీట్ 3 చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులకు ఊరహెక్టార్‌కు.. రూ. 50 వేల పరిహారం

**: సోమవారం నుండి రూ.1200 లు మద్దతు ధర ఉపసంహరణ**

**: ఆదివారం మార్కెట్ యార్డ్‌కు సెలవు : జాయింట్ కలెక్టర్**

**కర్నూలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా ఉల్లి రైతులకు ఊరట కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, జిల్లాలోని ఉల్లి రైతులకు హెక్టారుకు రూ. 50 వేల చొప్పున నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుండి రూ.1200 లు మద్దతు ధర అమలులో ఉండదని, రైతులు కళ్ళాల్లో కాని, లోకల్ ట్రేడర్స్ దగ్గర, ఇతర మార్కెట్లలో కాని, తమ ఉల్లి పంటకు ఎక్కడ మంచి ధర వస్తే అక్కడ అమ్ముకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మార్కెట్ యార్డ్ లో అమ్ముడుపోని ఉల్లిని రైతులు తీసుకువెళ్లి ఎక్కడైనా అమ్ముకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలు లేదా వరదలు వస్తే విపత్తు సాయంగా హెక్టార్ కు రూ.25 వేలు మాత్రమే మంజూరు చేయడం జరిగేదని, కానీ ప్రస్తుతం ఉల్లి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు రెట్టింపు మొత్తంతో హెక్టార్ కు రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. సోమవారం నుండి మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయవిక్రయాలు ట్రేడర్స్ ద్వారా జరుగుతాయని, పి డి పి ఎస్ సిస్టం అమలులో ఉండదని, అలాగే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు ఉండదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆదివారం కర్నూలు మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించడం జరిగిందని, రైతులు ఈ విషయాన్ని గమనించి, మార్కెట్ యార్డ్ కు ఉల్లి తీసుకురావద్దని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం ఉల్లి రైతులకు నగదు సహాయంపై హర్షం

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**: ధరలు లేక నష్టపోతున్న ఉల్లి రైతులకు నగదు సహాయం**

**: గత వైసీపీ ప్రభుత్వం నష్టపోయిన ఉల్లి రైతులను పట్టించుకోలేదు**

**కర్నూలు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి :**



ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50 వేల చొప్పున నగదు సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు..ఈ మేరకు ఒక ప్రకటన ద్వారా సీఎం చంద్రబాబుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతూ ఉల్లికి ధరలు లేక నష్టపోతున్న రైతులకు నగదు సహాయం భారీగా ఊరటనిస్తుందన్నారు. ఉల్లి రైతులకు అండగా ఉండేందుకు కిలో రూ.12కి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుండటంతో పాటు , రూ.100 కోట్లకు పైగా ప్రభుత్వం పై భారం పడుతున్నప్పటికి ఉల్లి పండించి నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.50 వేల చొప్పున సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం వెనకడుగు వేయకూడదని స్పష్టం చేసిందన్నారు.. ఇక గత వైసీపీ పాలనలో అనేక సార్లు ఉల్లి ధరలు పతనమయ్యాయని, అయితే అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఉల్లి రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. రైతుల కష్టాలు తెలియని జగన్ నాడు మాటలకే పరిమితమై అన్నదాతలను నిలువునా ముంచాడని మండిపడ్డారు...కూటమి ప్రభుత్వం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తుందని, రైతు శ్రమకు గౌరవించి వారికి న్యాయమైన ధరలు రావడానికి కృష చేస్తుందని ఆయన తెలిపారు...

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులలో..శిక్ష

**: 5 మందికి 9 సంవత్సరాల 2 నెలల జైలు శిక్ష..**

**కర్నూలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

ఎస్సీ ఎస్టీ కేసులలో శిక్షలు విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఒకే వివాదానికి సంబంధించి నమోదైన రెండు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో 5 మందికి 9 సంవత్సరాల 2 నెలల పాటు జైలు శిక్ష విధిస్తూ కర్నూలు ఎస్సీ ఎస్టీ విభాగం కోర్టు జడ్జి వాసు తీర్పు వెలువరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా, కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ కి చెందిన ఈ క్రింది 5 మంది కి జైలుశిక్ష విధించారు. నిందితులు నేసే శ్రీనివాసులు, నేసే రాజు, నేసే సరోజ, నాగజ్యోతి నేసే వెంకటేశు అలియాస్ వెంకటేష్ అరందరూ ఒక కుటుంబం వారు. వీరి ఇంటి పక్కన గోవిందమ్మ కుటుంబం ఉంటుంది. గోవిందమ్మ ఇంటి నుండి వచ్చే మురికి నీళ్ళు వీళ్ళ ఇంటి స్థలంలోకి వస్తున్నాయని 2018 మే 17 తేదిన నేసే శ్రీనివాసులు కుటుంబ సభ్యులు గోవిందమ్మతో గొడవలు పడి కులం పేరుతో దూషిస్తారు. మరొకసారి 2018 జూన్ 3 వ తేదిన గోవిందమ్మ ఇంటి నుండి నేసే శ్రీనివాసులు వారి ఇంటి స్థలంలో కి మరల మురికి నీళ్ళు వస్తున్నాయని



గోవిందమ్మను దాడి చేసి గాయపరిచారు. ఈ విషయం పై కర్నూలు నాల్గవ పట్టణం పోలీసుస్టేషన్ లో 2 కేసు లు నమోదు అయినవి. అప్పటి ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీ లు మురళీధర్ రెడ్డి, వినోద్ కుమార్ లు సమగ్రంగా దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును విచారించిన పిదప నేరం ఋజువు కావడంతో ఎస్సీ ఎస్టీ విభాగం కోర్టు జడ్జి వాసు 5 మంది నిందితులకి మొత్తం 9 ఏళ్ళ 2 నెలల పాటు జైలు శిక్ష విధించారు. నేసే శ్రీనివాసులు కు రూ. 25 వేలు జరిమానా , మిగతా నలుగురికి నేసే రాజు, నేసే సరోజ, నాగజ్యోతి , నేసే వెంకటేశు లు ఒక్కొక్కరికి రూ. 20 వేల జరిమానా విధించారు.

# వ్యవసాయంపై చిత్తశుద్ధి లేని పాలకులు



**ఆదోని రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా అరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడులకు కనీస మద్దతు ధర కల్పించలేని పాలకులకు వ్యవసాయం పట్ల చిత్తశుద్ధి ఎక్కడ ఉందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం విమర్శించారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పంటల పరిశీలనకు జీపు జాతా కార్యక్రమంలో భాగంగా శనివారం ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు సంగం నాయకులు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. కార్య క్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం,ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్,ఏపీ కౌలు రైతు సంఘం తిమ్మయ్య,జిల్లా సహాయ కార్యదర్శిలు రాజా సాబ్, శ్రీనివాసులు ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులతో మాట్లాడుతూ పత్తి,వేరుశనగ దిగుబడులను పరిశీలించి వ్యవసాయం పట్ల ఉన్న సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. టమోటా రైతులు అధిక వర్షాలను భరిస్తూ వచ్చిన దిగుబడులను మార్కెట్కు తీసుకువెళ్తే కొనుగోలు చేసే నాథుడే కరువైయ్యారన్నారు. పత్తి విషయానికొస్తే అతివృష్టిని అనావృష్టిని జయిస్తూ రైతు ఆరుగాల కష్టపడి పండించిన దిగుబడికి కనీసం మద్దతు ధర కల్పించిండంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు పండించిన పత్తి దిగుబడులకు కనీస మద్దతు ధర రూ,,10వేలుతో సీసీఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఉల్లికి ప్రభుత్వమే క్వింటల్ రూ,,3వేలుకి, టమోటా కిలో రూ,,20 ప్రకారం కొనుగోలు చేయాలన్నారు.డ్రోన్లను రైతు సేవ కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా ప్రతి రైతుకు రూ,,2 లక్షలు రుణమాఫీ చేయాలని కోరారు. రైతు పండించిన ప్రతి రైతుకు కనీస మద్దతు ధర కల్పించాలని పేర్కొన్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ఉల్లి,టమోటా వంటి వివిధ రకాల పంటలను పరిశీలన చేపట్టి నష్టపోయిన రైతులను గుర్తించి నష్ట పరిహారం అందచేయాలని డిమాండ్ చేశారు. పత్తికొండ తాలూకా కార్యదర్శి సురేంద్ర, కర్నూల్ పట్టణ కార్యదర్శి రాముడు, రైతుసంఘం నాయకులు భాస్కర్ యాదవ్, ఆదోని డివిజన్ రైతు సంగం కార్యదర్శి మాదిరి ఎల్లప్ప, సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు,ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాసాపురం గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కొత్తూరు గంగన్న,బసాపురం కరెంటు ఈరన్న, మండగిరి శేషప్ప,నరసప్ప, గుడిసె ఈరన్న పాల్గొన్నారు.

## ఉల్లి పంటకు రూ.3వేలు ధర కల్పించాలి



**ఆస్పరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** ఉల్లి పంటకు రూ.3 వేలు ధర కల్పించి టమోటా, పత్తి,మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. వారు మాట్లాడుతు కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సీజన్లో జిల్లా వ్యాప్తంగా రైతులు ఉల్లి, టమోటా,పత్తి, మిర్చి, కంది, వేరువెనగ, తదితర పంటలు సాగు చేశారని, ఆదోని, మంత్రాలయం, కోసిగి, పెద్దకడుబూరు, ఆలూరు, పత్తికొండ, తుగ్గలి,దేవనకొండ కర్నూలు, మండలాలలో పత్తి టమోటా పంటలు వేసుకోవడం జరిగిందన్నారు. మార్కెట్లో గిట్టుబాటు ధర లేదని తెలిసి చాలమంది రైతులు పొలాలల్లోనే పంటను వదిలి వేయడం జరిగిందని, పంటలపై పెట్టుబడి ఎంత అవుతుందన్న విషయం ముఖ్యమంత్రికి, వ్యవసాయశాఖ మంత్రికి అవగాహన లేదని, అధికారులు చెప్పిన మాటలను నమ్మి ఎఉల్లికి రూ.1200లు ప్రకారం కొనుగోలు చేస్తామని తెలిపారని, వెంటనే ఉల్లికి ప్రభుత్వమే కింటాల్ రూ.3 వేలు ప్రకారం , టమోటా కిలో రూ.20లు, పత్తి కింటాల్ రూ.10 వేలు ప్రకారం సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు పంపన్నగౌడ్, శ్రీనువాసులు, రంగన్న, కృష్ణమూర్తి, రమేష్, హానుమంతు, ఉరుకుందప్ప పాలల్గొన్నారు.

## ఉల్లి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



**తుగ్గలి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటు ఉల్లి రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిలిచారని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్నాయుడు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్రం లో ఉల్లి ధరలు పతనంతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైతులకు ప్రభుత్వం శుభవార్తను తెలిపిందన్నారు. ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ. 50 వేలు ఆర్థిక సహాయం అంధించేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. దీని వలన ప్రభుత్వంపై రూ.100 కోట్లు భారం పడుతుందరన్నారు. కర్నూలు ఖరీప్ సీజన్లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారన్నారు. పెట్టుబడి కింద ప్రభుత్వం మొదటి విడతలో రూ.7 వేలు జమ చేసిందన్నారు. ఈ 15 నెలలలో రైతులకు 90శాతం డ్రిప్ అంధించే పథకాన్ని పునరుద్దరించిందని, భూసార పరీక్షలు ప్రారంభమై న్యూట్రేషన్స్‌ను రైతులకు అందింస్తోందని, ధాన్యం కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బులు జమ చేస్తోందని, గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1670 కోట్లను కూడ కూటమి ప్రభుత్వం చెల్లించి అండగా నిలించిందన్నారు. ఉల్లి రైతుల పట్ల జగన్‌మోహన్‌రెడ్డి నిర్లక్ష్యం వహించిన సంగతి ప్రజలకు తెలుసు అని ఆయన తెలిపారు.టిడిపి నాయకులు మై.రాముడు, బిజెపి మండల అధ్యక్షుడు టైలర్ లక్ష్మన్న, గుంటే రాము పాల్గొన్నారు.

## గ్యాస్ లీకైన ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**- ఇంటి యజమానికి, గ్యాస్ మెకానిక్‌కు గాయాలు.. - ప్రమాదంలో భయపడి మొదటి అంతస్తు నుంచి దూకిన అమ్మాయి..కాలికి గాయాలు..**




**వెల్దుర్తి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని ఈద్గా మసీదు ప్రక్కన ఉన్న వీధిలో నివాసముంటున్న శ్రీనివాసులు ఇంట్లో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా గ్యాస్‌లీకైన ప్రమాదంలో ముగ్గురికి గాయాలు అయిన సంఘటన చోటుచేసుకుంది.ఆరోఖ్యా పాల డీలర్ శ్రీనివాసులు పాల వ్యాపారం చేస్తూ తన భార్య పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు.అయితే గత రెండు రోజులుగా ఇంట్లో గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానంతో గ్యాస్ వారిని సంప్రదించినట్లు సమాచారం.వారు రాకపోవడంతో గ్యాస్ సిలిండర్ల ఆటో నడుపుతూ ఇదివరకు గ్యాస్ మెకానిక్‌గా పనిచేస్తున్న మధును అతను పిలిపించుకొని తన ఇంటికి పిలుచుకుపోయాడు.అక్కడ మధు గ్యాస్ లీక్ అవుతున్నట్లు గమనించి రిపేర్ చేస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి.దీంతో శ్రీనివాసులు,మధుకు కాలిన గాయాలు అయ్యాయి.మంటలు వ్యాపిస్తుండడంతో ప్రాణభయం కారణంగా ఇంట్లో ఉన్న శ్రీనివాసులు కుమార్తె మౌనిక అనే అమ్మాయి మొదటి అంతస్తు నుంచి కిందకు దూకింది.దీంతో ఆ అమ్మాయి కాలికి గాయమయ్యింది.వీరిని కాలనీవాసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు వైద్యసేవలు అందించి మెరుగైన వైద్యసేవలకై 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గర్భిణి స్త్రీలు చిరుధాన్యాల్లో ఉన్న పోషకాలను తెలుసుకోవాలి



**హోళగుంద, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** గర్భిణి స్త్రీలు చిరుధాన్యాల్లో ఉన్న పోషక విలువలను తెలుసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శిభారాణి అన్నారు. శనివారం అంగన్వాడి కేంద్రంలో గర్భిణి స్త్రీలతో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో ముఖ్యంగా రక్తహీనత సమస్య ఉంటుందనీ. దీని వలన బరువు తక్కువ ఉన్న బిడ్డలు పుట్టడం, తల్లికి అధిక రక్తస్రావం కావడం జరుగుతుందన్నారు. ఇనుము ఎక్కువగా ఉన్న ఆహారం అంటే ఆకుకూరలు, బెల్లం, రాగులు, ఎండిన పండ్లు (కర్జూరం,ద్రాక్ష ) , నువ్వులు, చెఱకురసం, ఉలవలు, మాంసం (కాలేయం) తీసుకోవాలన్నారు రోజుకు ఒకటి చొప్పున ఐరన్ మాత్రలు తీసు కోవాలి. పోషకాహారం తీసుకుని ఆరోగ్యం గా ఉన్న స్త్రీకి సుఖప్రసవం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ గమనించి జాగ్రత్త తీసుకొని తల్లి బిడ్డ సుఖసంతోషాలతో ఉండాలని వారు తెలిపారు.

## మట్కాబీటర్ అరెస్ట్

**మంత్రాలయం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త;** మండలంలోని మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో మట్కా బీటర్‌లను అరెస్టు చేసినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు... గ్రామానికి చెందిన పింజారి నవాబ్, బోయ మజ్జిగ ఈరన్న, బోయ నర్సిరెడ్డి అనే వ్యక్తులు మట్కా ఆడుతుండగా రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.38,450 నగదు, మూడు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

## వెల్దుర్తిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌పై ర్యాలీ



**వెల్దుర్తి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ర్యాలీని మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్ హాజరై అధికారులు, ప్రజాప్రతి నిధులు. విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. పాతబస్టాండ్‌లో ఆర్డీఓ సందీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు.అధికారులు ప్రతి నెల3వ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొని పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ గురుకులం పాఠశాలలో వారు మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి పరిసరాలను శుభ్రం చేయించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వెల్దుర్తి గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,ఎంపిడిఓ సుహాసినమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్,ఆర్‌డబ్ల్యూయస్ ఏఇ మునెయ్య,ఎంఇఓ-2 రమేష్, బాలుర హైస్కూల్ హెచ్‌ఎం రామనాయక్, ఇఓ లక్ష్మీనాథ్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట



**దేవనకొండ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త;** రైతుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలు, నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు ఉల్లి రైతులకు ఒక హెక్టారుకు రూ.50 వేలు నష్టపరిహారం ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.వంద కోట్లు వరకు భారం పడుతుందన్నారు. జిల్లాలో 45,278 ఎకరాల్లో ఉల్లి సాగుచేశారన్నారు. ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధి పొందుతారన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే రైతు భరోసా మొదటి విడత రూ.7 వేలు విడుదల చేయగా, దాదాపుగా రూ.3700 కోట్లు ఖర్చు చేసిందన్నారు. మామిడి పంటకు కిలో రూ.4 చొప్పున రూ.260 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే పొగాకు రైతులకు కోకో గింజలకు, కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరస్‌వైరస్ వ్యాప్తి కారణంగా కేజీకి రూ.50 చొపప్పున ఎకరాకు రూ.5 వేలు నష్టపరిహారం ప్రకటించిందన్నారు. అలాగే ప్రభుత్వ మార్కెట్‌లలో కేజీ రూ.12 ప్రకారం ఉల్లి కొనేందుకు చర్యలు తీసుకుందన్నారు. ఇప్పుడు నష్టపరిహారం కూడా ప్రకటించి రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేశారు. అలాగే 2019-24 మధ్యకాలంలో వైసీపీ ప్రభుత్వం ఉల్లి రైతులను ఆదుకోకపోగా నష్టపరిహారం కూడా ఇవ్వకుండా ఇప్పుడు రైతుల పట్ల ప్రేమ ఉన్నట్లు ముసలి కన్నీరు కారుస్తుందన్నారు. వైసీపీ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, కె.శాంతికుమార్, గిడ్డయ్యగౌడ్, రాజగోపాల్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, వెంకటేష్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకుందాం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** విజయదశమి పండుగను పురస్కరించుకునే సందర్భంగా 9రోజుల పాటు దేవి నవరాత్రుల బ్రహ్మోత్సవాలను రేపటి నుంచి ఆత్మకూరు పట్టణంలో శ్రీ కన్యకపరమేశ్వరి అమ్మవారు భక్తులకు వివిద అలంకరణ రూపంలో దర్శన బాగ్యం కల్పిస్తుందని ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరహరి సత్యనారాయణ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 22వతేది నుంచి అక్టోబర్ 4వతేది వరకు దేవి నవరాత్రుల బ్రహ్మోత్సవాలను పెద్దఎత్తున్న నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో ప్రతి రోజు భక్తులకు దర్శనం కల్పిస్తుంది. వీటితో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించే భక్తాదుకలు అల్పహారం విశేష పూజలతో పాటు పాలాభిషేకం ఇతర పూజలను నిర్వహిస్తారు. విజయదశమి పండుగను పురస్కరించుకుంటున్న సందర్భంగా భక్తులందరికి ముందస్తుగా ఆర్యవైశ్య సంఘం తరపున పట్టణ ప్రజలకు అందరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రోజు వారి కార్యక్రమాలలో భాగంగా అమ్మవారు భక్తులకు విశిష్టమైన పూజలతో అభిషేకం, భక్తుల మొక్కులు తీర్చే విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలతో పాటు అమ్మవారికి దైవదర్శనంతో పాటు నవరాత్రులు ఉత్సవాలతో పాటు బ్రహ్మోత్సవాలను విజయదశమి పర్వదినం రోజు వరకు కొనసాగిస్తున్నామని వివరించారు. దేవి నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటి బృందం ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నరహరి సత్యనారాయణ విలేకరులకు తెలిపారు.

## గుండెపోటుతో గ్రామ సేవకుడు మృతి

**- ఆర్థిక సాయం అందించిన తహసీల్దార్**



**మంత్రాలయం, సెప్టెంబరు20, ప్రభాతవార్త;** మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన గ్రామసేవకుడు తలారి బంగారయ్య(65) శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. వివరాలు మేరకు బంగారయ్య తన పొలంలో పొలం పనులు చేస్తుండగా అకస్మాత్తుంగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.కుటుంబ సభ్యులు గమనించేలోపు తుదిశ్వాస విడిచారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ రమాదేవి మృతిచెందిన గ్రామ సేవకుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం గ్రామ సేవకుని కుటుంబ సభ్యులకు రూ.10 వేలు అందించారు. మిగిలిన నగదును త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో వీఆర్వోలు రంగస్వామి, ఆనంద్, ఆయా గ్రామాల గ్రామ సేవకులు పాల్గొన్నారు.

## చిప్పగిరిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**చిప్పగిరి, సెప్టెంబర్, 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చిప్పగిరిలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవోఅల్లా బకాష్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, ఆధ్వర్యంలో, చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ సేవకులు పాల్గొన్నారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అలాగే సీజనల్ వ్యాధు లకు అనుగుణంగా ముందస్తు కార్యాలు తీసుకొని వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగా లన్నారు. ఎంఈఓ సావిత్రి, హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, రెవెన్యూ కార్యదర్శి గోవిందప్ప, ఆస్పిరేషన్ మండల కోఆర్డినేటర్ నరసింహులు,సచివాలయ ఉద్యోగులు కార్యదర్శి ప్రమీల, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అన్ని దానాలకంటే రక్తదానం గొప్పది

**గోనెగండ్ల ,సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** అన్ని దానాలలో కంటే రక్త దానం ఎంతో గొప్పదని ఇది ప్రాణదానంతో సమానం అన్ని ఆస్పరి సీఐ గంగాధర్,టీడీపీ నాయకుడు,అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికొట ఆదేన్న అన్నారు.శనివారం మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో పెద్దమరివీడు యూత్ స్వచ్ఛంధ సేవా సమితి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరం కు ఆస్పరి సీఐ గంగాధర్,కదిరికోట ఆదెన్నలు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.శిబిరం ద్వార వచ్చిన రక్తంను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సెంటర్ వారు సేకరించారు.ఈ సందర్భంగా సీఐ గంగాధర్,కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ రక్త దానం ప్రాణదానంతో సమాన ం అని యువత గ్రామాభివృద్ధిలో బాగంగా పచ్చదనం పరిశుభ్రత,గ్రంధాలయాలు ఏర్పాటు,క్రీడా కార్యక్రమాలు,రక్తదాన శిబిరాలు,పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా చేయాలని పిలుపునిచ్చారు.శిబిరంలో సీఐ గంగాధర్,కార్యదర్శి వీరేష్‌తో పాటు గ్రామ ప్రజలు రక్త దానం చేశారు. గ్రామ పెద్దలు నరసన్న ఆచారి,గౌస్,సేవా సమితి సభ్యులు లింగయ్య, విజయ్, నాగరాజు, నరసింహులు, ప్రకాష్, రాజేష్, మల్లికార్జున, శాంతిరాజు, లాజర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**- ఒకరు అరెస్ట్**



**ఆదోనిటౌన్, సెప్టెంబరు20, ప్రభాతవార్త;** కౌతాళం మండలంలోని కుంబలనూరు వంక వద్ద శనివారం ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్లా సిబ్బందితో దాడులు చేయగా అక్రమంగా మద్యం తరలిస్తున్న కుంబలనూరు గ్రామానికి చెందిన మబ్బు నరసింహాను అదుపులోకి తీసుకున్నారు. సదరు వ్యక్తి వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, రెండు బాక్సుల కర్ణాటక మద్యం బాక్సులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## వాల్మీకుల సంక్షేమానికి టీజీవీ కుటుంబం ఎప్పుడు సహకరిస్తుంది



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** వాల్మీకుల సంక్షేమానికి టీజీవి కుటుంబం పాటుపడుతుందని టిడిపి వాల్మీకి విభాగం నాయకులు తెలిపారు. కర్నూలు టిడిపి కార్యాలయంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవ లక్ష్మి, మాజీ కార్పొరేటర్ రామాంజనేయులు, నాయకులు నంది మధు, దశరథ రామనామనాయుడు మాట్లాడారు. వాల్మీకి మహర్షి విగ్రహం తొలగింపుపై టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్ ప్రమేయం ఉందని బేతం కృష్ణుడు చేసిన ఆరోపణలను వారు ఖండించారు. కర్నూలు నగర అభివృద్ధి, వాల్మీకుల సహా అన్ని వర్గాల సంక్షేమానికి టీజీవి కుటుంబం ఎప్పటినుంచో కృషి చేస్తోందని గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కర్నూలు అభివృద్ధి, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనలో అలుపెరగని కృషి చేస్తున్నారని వారు తెలిపారు. అలాంటి వ్యక్తులపై అవాస్తవ ప్రచారాలు చేయడం రాజకీయ ప్రయోజనాలకోసమేనని విమర్శించారు. వాల్మీకుల సోదర సోదరీమణులు ఇలాంటి పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేసిన నాయకులు, అక్టోబర్ 7న వాల్మీకి మహర్షి జయంతిని మంత్రి టీజీ భరత్ సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని, ఆ వేడుకలకు ఆయన్ని ఆహ్వానిస్తున్నామని ప్రకటించారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం..

**: కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ .**



**కర్నూలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ : జిల్లాలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రఖ కార్యక్రమం చేపట్టిన పోలీసులు .**



**కర్నూలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రఖ కార్యక్రమం " నిర్వహిస్తుంది. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని , పర్యావరణాన్ని కలుషితం చేసే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ రోజు మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని సబ్ డివిజన్ లు, పోలీసు హెడ్ క్వార్టర్స్ , సర్కిల్ పోలీస్ స్టేషనులు , పోలీస్ స్టేషన్లలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .పోలీసు స్టేషన్ లోపల , ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు.పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ స్థాయి అధికారులు , సిఐలు, ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లి రైతుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కృషి

**- టీడీపీ మంత్రాలయం సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య**

**- నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.50 వేలు అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం**

**- ప్రభుత్వ ప్రకటనపై టీడీపీ నాయకులు, రైతులు హర్షం**



**కౌతాళంరూరల్, సెప్టెంబరు20, ప్రభాతవార్త;** రైతుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని టీడీపీ మంత్రాలయం సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన కార్యకర్తలు, నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు ఉల్లి రైతులకు ఒక హెక్టారుకు రూ.50 వేలు నష్టపరిహారం ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.వంద కోట్లు వరకు భారం పడుతుందన్నారు. జిల్లాలో 45,278 ఎకరాల్లో ఉల్లి సాగుచేశారన్నారు. ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధి పొందుతారన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే రైతు భరోసా మొదటి విడత రూ.7 వేలు విడుదల చేయగా, దాదాపుగా రూ.3700 కోట్లు ఖర్చు చేసిందన్నారు. మామిడి పంటకు కిలో రూ.4 చొప్పున రూ.260 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే పొగాకు రైతులకు కోకో గింజలకు, కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరస్‌వైరస్ వ్యాప్తి కారణంగా కేజీకి రూ.50 చొపప్పున ఎకరాకు రూ.5 వేలు నష్టపరిహారం ప్రకటించిందన్నారు. అలాగే ప్రభుత్వ మార్కెట్‌లలో కేజీ రూ.12 ప్రకారం ఉల్లి కొనేందుకు చర్యలు తీసుకుందన్నారు. ఇప్పుడు న్టపరిహారం కూడా ప్రకటించి రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేశారు. అలాగే 2019-24 మధ్యకాలంలో వైసీపీ ప్రభుత్వం ఉల్లి రైతులను ఆదుకోకపోగా నష్టపరిహారం కూడా ఇవ్వకుండా ఇప్పుడు రైతుల పట్ల ప్రేమ ఉన్నట్లు ముసలి కన్నీరు కారుస్తుందన్నారు. వైసీపీ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, కురువ నాగేష్, సర్పంచ్ లక్కో గోవిందు, రోశయ్య, యంకోబ సిద్దయ్య, తిమ్మయ్య, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరిత ఆంధ్రప్రదేశ్ పరిశుభ్రతతో మార్పువైపు అడుగులు



**బనగానపల్లె, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని డిగ్రీకళాశాలలో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ లలితా అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ లలితా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కళాశాల కమిషనరేట్ అదేశాల మేరకు స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రతినెల 3వ శనివారం కళాశాలల్లో నిర్వహించబడుతున్నాయని ఆమె తెలిపారు. స్వచ్ఛంధ్ర ద్వారా ప్రతిఒక్కరు పరిశు భ్రత అలవాటు చేసుకోవాలని పర్యావరణాన్ని పరిశుభ్రం చేసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. స్వర్ణంధ్ర ద్వారా పచ్చదనం పెంపు మొక్కల సంరక్షణ, జీవ వైవిద్య రక్షణ, పర్యావరణ సమతుల్యతతో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ముందుండాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత పచ్చదనం ద్వారా ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని అలవాటుచేసుకోవచ్చని భవిష్యత్తు తరాలకు అమూల్యమైన బహుమతిగా నిలుస్తుందని ఆమె తెలిపారు. కళాశాల స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కో ఆర్డినేటర్ కౌలస్యదేవి జంతు శాస్త్ర అధ్యాపకులు మహమ్మద్ గౌస్, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డా.జె వసుంధరలు మాట్లాడుతూ ఈకార్యక్రమాల లక్ష్యాలు, సమాజానికి కలిగే ప్రయోజనాలు వివరించారు. విద్యార్థులు తమ ఇళ్ళల్లో పరిసరాల్లో కూడ పరిశుభ్రత పాటించాలన్నారు. వర్మీకంపోస్టింగ్ ప్రాధాన్యత వివరించారు. సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చి పర్యావరణ పరిక్షణతోపాటు వ్యవసాయ ఉత్పత్తి పెంపుకు వినియోగించుకోవచ్చన్నారు. థెరిస్ గార్డెన్ ప్రాధాన్యత తెలిపారు. ప్రతికుటుంబం ఇంటిపై పచ్చదనం పెంచుకోవచ్చని పర్యావరణ సమతుల్యతకు దోహదం చేస్తుందన్నారు. మిశ్రిత ఇంటర్‌గ్రాపింగ్ ద్వారా నేలసారాన్ని కాపాడి జీవ వైవిద్యాన్ని పెంచవచ్చని వారు పేర్కొన్నారు. కళాశాల బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**- డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణారెడ్డి**

**- ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు**



**కౌతాళం, సెప్టెంబరు20, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణారెడ్డి, తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటపతిరాజు, సర్పంచ్ పాల్‌దినకర్ పిలుపునిచ్చారు. శనివారం కౌతాళంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో, కార్యాలయంలో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వీటిని స్వీరించే బాధ్యతలను తీసుకోవాలన్నారు. వంద శాతం శౌచాలయాల వినియోగం సాధించేందుకు గ్రామాల్లో అవగాహన, ర్యాలీలు, గృహ సమీప చర్చలు చేపడతామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే వెంటనే పంచాయతీ అధికారులకు తెలియజేయాలని సూచించారు. పారిశుద్ధ్య లోపం వల్ల దోమలు వృద్ధి చెంది, ప్రజలు రోగాలబారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు విద్యార్థులు, అన్నిశాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశుభ్రతపై తెలియజేయాలని సూచించారు. విస్తరణాధికారి రాజశేఖర్, నాయకులు కురవ వీరేష్, నరసప్ప, డాక్టర్ రాజానంద్, వలీ, గొట్టయ్య, మహిళా సంఘాల సభ్యులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి ప్రకాశం, పాల్గొన్నారు.

# శ్రీశ్రీ వల్లెలాంబ దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలకు సర్వం సిద్ధం

– హాజరుకానున్న కోట్ల సోదరులు



**కోడుమూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణ హంద్రీ నది ఒడ్డున వెలసిన శ్రీశ్రీ వల్లెలాంబ దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. శ్రీ శ్రీ సద్గురు పక్కిరప్పతాత ఆశీస్సులతో జరిగే అమ్మవార్ల ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి సభ్యులంతా నిమగ్నమయ్యారన్నారు. ఈ మేరకు ఆలయ కమిటి అధ్యక్షులు బరుసు రఘునాథ్‌రెడ్డి ఉత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా దసర పండుగను పురస్కరించుకొని సాగే అమ్మవారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే దేవి శరన్నరాత్రుల ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవార్లను వివిధ రూపాలల్లో భక్తులకు దర్శనమిచ్చే అమ్మవార్లను ప్రత్యేక ఆలంకరణలతో సిద్ధం చేస్తామన్నారు. ఈ ఉత్సవాలల్లో మొదటి రోజు 22వ తేదిన శ్రీ వెండికవచ వల్లెలాంబ దేవి అలంకారంతో ఉత్సవాలను ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా 23న శ్రీ గాయిత్రీ అమ్మవారిగా, 24న శ్రీ అన్నపూర్ణ దేవిగా, 25న శ్రీకాత్యాయునిగా, 26.శ్రీ మహాలక్ష్మీ దేవిగా, 27న శ్రీ లలితా త్రిపుర సుందరిగా, 28న శ్రీ మహాచండిగా, 29న శ్రీ సరస్వతీ దేవిగా, 30 శ్రీ దుర్గాదేవిగా, 1న శ్రీ మహిషాసురవర్ధినీగా, 2 శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తారని వెల్లడించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలకు తరలొచ్చే భక్తులకు స్థానిక పెద్దల సహాయ సహకారాలతో అన్నదాన వితరణ కార్యక్రమాలుంటాయన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా అమ్మవారి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలొచ్చి అమ్మవారి కృపాకాటాక్షానికి పాత్రులవ్వాలని ఆలయ కమిటి అధ్యక్షులు రఘునాథరెడ్డి విజ్ఞప్తి చేశారు.

**ఉత్సవాలకు హాజరవుతున్న కోట ్ల కుటుంబ సభ్యులు :**

ప్రతి ఏటా ఇక్కడ జరిగే అమ్మవారి ఉత్సవాలకు మాజీ కేంద్ర మంత్రి, డోన్ టీడీపీ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు కోట్ల సూజాతమ్మ, కోడుమూరు వైసీపీ సమన్వయకర్త కోట్ల హర ్షవర్ధన్‌రెడ్డిలు హాజరవుతున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ పోస్టర్ల విడుదల కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బి.రమేష్ నాయుడు, సాలప్ప, హనుమంతు, వీరేష్, బ్రహ్మయ్య, శేఖర్, శ్రీధర్, చిన్న కమ్మయ్య, మాధవస్వామి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించండి

– ఏపీటీఎఫ్ నాయకుల డిమాండ్



**గడివేముల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త;** రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్లు టి.గోపాల్ రావు, ఎస్.మహబూబ్‌బాషా, జిల్లా కార్యదర్శులు మానపాటి రవి, ఆవుల మునిస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశరు. శనివారం గడివేములలో జరిగిన ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు, నాలుగు డీఏలు చెల్లించకపోవడం దారుణమన్నారు. కనీసం దసరా పండగ సందర్భంగానైనా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే ప్రకటించాలని, 12వ పీఆర్‌సీ కమిషన్‌ను నియమించి నివేదిక వచ్చేలోగా 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, 11వ పీఆర్‌సీ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పించి బోధనకే పరిమితం చేయాలని, అసెస్‌మెంట్ పరీక్షల పుస్తక విధాన్నాన పున: సమీక్షించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ లో ఎంపికైన టీచర్లకు నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనే ఇవ్వాలన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, గరి ్భణీలు, చంటిపిల్ల తల్లులు అమరావతికి వెళ్లడం అనేది వ్యయప్రయాసతో కూడుకున్నదన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు 57ను అనుసరించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలన్నారు. గడివేముల మండలశాఖ అధ్యక్షులు ఎం.ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.బాలస్వామి, సీనియర్ నాయకులు బి.రాంపుల్లారెడ్డి, రామ్మూర్తి, మల్లికార్జున, వినయ్‌కుమార్, వి.సుబ్బరాయుడు, చ్నినయ్య, కళ్యాణ్‌కుమార్, మాతృనాయక్, రమణారెడ్డి, ఆనంద్, బాషా, ప్రసన్న లక్ష్మి, లలిత, లక్ష్మి, ఆదిశేషమ్మ, భూషమ్మ, సుభాషిణి, వనజాక్షి, శ్రీలత పాల్గొన్నారు.

# కోటకందుకూరులో స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దివస్



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ ్ఛ దివస్ కార్యక్రమలో భాగంగా శనివారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని కోటకందుకూరు, కెజీబివి, మోడల్ స్కూల్‌లో మండల స్పెషల్ అఫీసర్ గోపాల్, ఎంపీడివో నూర్జహాన్, ఎమా ్మర్వో జ్యోతి రత్నకుమారి, ఏఈవో శోభా, వివేకావతిలో తమ సిబ్బంది విద్యార్థులు పరిసరాలను శుభ్రపరిచి మొక్కలు నాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ నిర్వహించారు. ఈసందర ్భంగా మండల ప్రత్యేక అధికారి హరిగోపాల్ మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యంగా జీవించాలని ఆయన తెలిపారు. ఎంపీడిఓ నూర్జహాన్, ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి, ఎంఈవో శోభా వివేకావతిలు పచ్చదనం, పరిశుభ్రతపై మాట్లాడారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు, విద్యార్థులు, కెజిబివి ఎస్‌వో కవిత, అధ్యాపకులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సాంబశివరావు సేవలను గుర్తించిన కెనడా గ్లోబల్ పినాకిల్..

– హైదరాబాద్‌లో ఉత్తమ రైతు సేవా పురస్కారం అందజేత..



**కోసిగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** కోసిగి మండలం పల్లెపాడు గ్రామానికి చెందిన మాగులూరి సాంబశివరావుకు కెనాడాకు చెందిన గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ వారు రైతు సేవా పురస్కారం అవార్డును అందజేసారు. గుంటూరు జిల్లా ఇంకొల్లుకు చెందిన రైతు సాంబశివరావు ఎన్నో ఏళ్ల క్రితం కోసిగి మండలం పల్లెపాడు గ్రామానికి వచ్చి అక్కడనే పొలాలను కౌలుకు తీసుకుని సాగు చేసి మంచి దిగుబడి పంటలను పండించేవాడు.. ఈ క్రమంలోనే తాను పండించిన పంటల గురించి రైతులకు కూడా తెలిపి వారితో మంచి దిగుబడులు వచ్చేలా పంటలు పండించేందుకు రైతులకు సహకారం అందించేవారు. ఈ నేపథ్యంలోనే గ్రామంలో 2015వ సంవత్సరంలో అరుణోదయ అగ్రిక్రాప్ సంస్థను ఏర్పాటు చేసి రైతులకు ఉచిత సలహాలు, పంటలకు కావాల్సిన ఆర్థిక సహాయంను అందించి స్వయంగా పంటలను పరిశీలించి వారికి పంటల సాగు చేసుకునే విధంగా సూచనలను ఇచ్చేవాడు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఆంధ్ర, తెలంగాణాలతో పాటు అటు కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సాలలో ఉండే రైతులకు సైతం తాను సాగుచేసుకునే నాణ్యమైన విత్తనాలను అందిస్తూ రైతులకు అండగా నిలిచి వారు సైతం అదిక దిగుబడులు సాధించేలా కృషి చేయడం జరిగింది. ఇలా రైతుల సేవాలో ఉంటున్న సాంబశివరావు సేవలను గుర్తించిన కెనాడా గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ వారు సాంబశివరావుకు ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది. ఇందుకు సంబందించి రైతు సాంబశివరావు రైతు సేవలకు సంబందించి ఆంధ్ర, తెలంగాణ ఎలైట్ బిజినెస్ అవార్డును ప్రకటించి సత్కారించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో రైతు సాంబశివరావకు కెనాడా గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ నిర్వహకులు పురస్కారాన్ని అందజేసారు. ఉత్తమ రైతు సేవా పురస్కారం అందుకోవడంతో కోసిగి మండలంను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లడంతో సాంబశివరావును టీడీపీ మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి హర్షం వ్యక్తం చేసారు..

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు రుద్రవరం ఆదర్శపాఠశాల, కళాశాల విద్యార్థుల ఎంపిక



**రుద్రవరం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** రుద్రవరం ఆదర్శపాఠశాల, కళాశాల విద్యార్థులు అండర్-19 ఎస్‌జిఎఫ్‌లో భాగంగా కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్తాయి రెజ్లింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. కర్నూలులో జరిగిన ఈ పోటీల్లో 7మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు శనివారం తెలిపారు. వీరిలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినీలు భార్గవి, తనుష్క, సాయికుమార్, మహేశ్వరి, నరేంద్ర, యశస్విని, అలాగే ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎం.భార్గవి పతకాలను సాధించారన్నారు. అర్హత సాధించిన క్రీడాకారులు రాబోయే రాష్ట్రస్థాయిపోటీల్లో పాల్గొననున్నారని పిడి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడ అర్హత సాధించాలని ఉపాధ్యాయబృందం, సిబ్బంది ఆకాంక్షిస్తూ ఎన్నికైన వారిని అభినందించారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ.. ముగ్గురికి గాయాలు..

**కొత్తపల్లె, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** రెండు ద్విచక్రవాహనాలు ఎదురేదురుగా ఢీకొని ముగ్గురికి గాయాలు అయిన సంఘటన ఎం లింగాపురం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెలుగోడు మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన నందమయ్య, మల్లన్నలు ద్విచక్రవాహనంతో పి లింగాపురం నుంచి కొత్తపల్లె వైపు వెళ్తుండగా బట్టువారిపల్లి గ్రామానికి చెందిన తిమ్మరాజు ద్విచక్రవాహనం కొత్తపల్లి నుంచి బట్టువారిపల్లికి వెళ్తుండగా పి లింగాపురం సమీపంలో ఎదురెదురుగా ఢీకొనగా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ముగ్గురిని 108లో ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# రైతన్నలకు అండగా ఉండే పార్టి టి.డి.పి

**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 20, ప్రబాతవార్త :**



అన్నదాతలైన రైతులకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టి అని నాయకులు పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ యస్.కె నబిసాహెబ్, సీనియర్ టి.డి.పి నాయకులు మర్రిశ్రీరాములు, మండల టి.డి.పి అధ్యక్షుడు దామెదర్‌నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రమైన క్రి ష్ణగిరిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదికారంలోకి వచ్చినప్పటి నుంచి సూపర్‌సిక్స్ పథకాలు అమలు చే శాడన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవఅందించాడన్నారు. ఇప్పుడు ఉల్లిధరలు పడిపోవడ ంతో మార్కుట్ క్వింటం రూ50నుంచి 100 రూపాయల పలుకుచుండటంతో రైతులకు అ ండగా వారు నష్టపోకుండా 1200 మద్దతు దర కల్పించమే కాకుండా హెక్టారుకు రూ50 వేల రూపాయలు ప్రకిటించడ ం ఎంతో శుభసూచకం అన్నారు. టమోట రైతులకు కూడ 8 రూపాయలకు మద్దతు ధర ఇస్తున్నామన్నారు. ఈ రైతులకు నష్ట పరిహారం ప్రకటించేలా ఎమ్మెల్యే శ్యాంకుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోని పోయాడన్నారు. 90శాతం సబ్సిడితో 10 ఎకరా లు ఉన్న రైతుకు కూడ డ్రిప్, పైపులు అందజేసిన ఘనత టి.డి.పి పార్టికి దక్కుతుందన్నారు. వై.సిపి నాయకులు చేసే ఆరోపణల్లో ఎటువంటి పసలేదన్నారు. వారుఅధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎటువంటి నష్టపరిహారం అందించలేదన్నారు. పార్టి మను గడ కోసం లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజలు వారిని నమ్మేస్థితిలో లేరన్నారు. టి.డి.పి నాయకులు నరసింహయ్య, పోతుగల్లు సోమలింగడు, చక్రపాణినాయుడు, పాల్గోన్నారు.

# వ్యర్థాలను ఎరువుగా తయారుచేసుకోవచ్చు



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** వ్యర్థాలను కంపోస్టుపిట్ ద్వారా ఎరువుగా చేసుకొని రైతులు సేంద్రియ ఎరువుగా పొలాలకు వినియోగించుకోవచ్చని మండల ప్రత్యేక అధికారి ఎన్‌ఎంవి రాజు, ఎంపీడిఓ చంద్రశేఖర్ సూచించారు. శనివారం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా జూటూరు గ్రామ పంచాయితీ మజరా కోల్స్ ఆనందాపురం గ్రామంలో కంపోస్టుపిట్ గ్రామస్థులకు అవగాహన కలి ్పంచారు. గొయ్యితీసుకొని వ్యర్థపదార్థాలు దీనిలో వేసినట్లయితే కుళ్లిపోయి వర్మికంపోస్టుగా తయారవుతుందని వాటిని పొలాలకు వినియోగించుకున్నట్లయితే నేల సారవంతంగా మారుతుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యర్థాలను సైతం పనికివచ్చేవిధంగా ఎరువుగా మార్చుకోవాలని ప్రతి ఒక్కరు స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్రలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం మొక్కలు నాటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకొమని స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్రప్రతిజ్ఞ చేయించారు. ఏపీవో జయంతి, ఏపీఎం ఉమామహేశ్వరీ, టిడిపి నాయకులు ఉపేంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శక్తియాప్ సేవలు సద్వినియోగం చేసుకోండి



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** శక్తియాప్ సేవలు సద్వినియోగం చేసుకొని మహిళలు విద్యార్థినిలు అపత్కాలంలో రక్షణ పొందవచ్చని శక్తిటీమ్ కర్నూలు సబ్‌డివిజన్ సభ్యులు దేగా శ్రీనివాస్‌యాదవ్, వై.మద్దిలేటిలు అన్నారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాల మేరకు సిఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు శక్తియాప్‌పై అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పరిధిలోని ఎన్ కండేరీ ఏరియా నందు శ్రీస్వామి వివేకానంద సంస్కృత పాఠశాల నందు 6 నుండి 10 తరగతుల విద్యార్ ్థులు శక్తియాప్‌పై అవగాహన కలి ్పంచారు. వారు మాట్లాడుతూ శక్తియాప్ అపత్కాలంలో మహిళలకు, విద్యార్థినిలకు రక్షణగా నిలుస్తుందన్నారు. అత్యవసర సమయాల్లో వాట్సాప్ నం.7993485111కు కాల్‌చేసినా, మేసెజ్ చేసినా పోలీసులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపడతారన్నారు. శక్తియాప్‌ను ప్రతిఒక్క మహిళా విద్యార్థినిలు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా డయల్ 112, 181, చైల్డ్ మ్యారేజ్ 1098, సైబర్ క్రైం1930, ఎస్‌ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కర్నూలు సబ్‌డివిజన్ శక్తిటీమ్ సభ్యులు డి శ్రీనివాసయాదవ్, మద్దిలేటి, హెచ్‌ఎం ఆర్ నీలవేణి, టీచర్లు పాల్గొన్నారు.

# పొంగిన వాగులు.. నేలకొరిగిన భారీ వృక్షాలు



**మహానంది, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి వాగులు పొంగిపొర్లుతున్నాయి. శనివారం తెల్లవారుజామున ఏకధాటిగా వర ్షం కురువడంతో నల్లమల అడవిలోని వర్షపునీరు పాలేటి వాగులోకి చేరింది. దీంతో వాగు ఎంసీఫారం వద్ద ఉన్న నేలబ్రిడ్జిపై నుండి ఉధృతంగా ప్రవహిస్తుంది. మహానంది నుండి గాజులపల్లె వైపు వెళ్లె వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తహశీల్దార్ రమాదేవి, మహమ్మద్ దౌలా, ఈవోఆర్డీ నరేంద్రలు వాగు వద్ద ప్రమాదాలు జరగకుండా ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి సిబ్బందితో పహారా నిర్వహించారు. మహానంది దేవస్థానం పాత కార్యాలయం వద్ద వున్న ఏళ్ళ నాటి చింతవృక్షంతో పాటు ఆలయం వెనుకవైపు ఉన్న జీవిచెట్లు నేలకొరిగాయి. విద్యుత్ సిబ్బంది నేలకొరగడంతో ఏఈ ప్రభాకర్ అధ్వర్యంలో విద్యుత్‌శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేసి పనులను చేపట్టారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

– ఎంఈఓ తిమ్మారెడ్డి, ఎంపీడీఓ జ్యోతి, తహసీల్దార్ రామాంజనేయులు

– ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు

**దేవనకొండ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త;**



పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంఈఓ తిమ్మారెడ్డి, ఎంపీడీఓ జ్యోతి, తహసీల్దార్ రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం దేవనకొండలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో, కార్యాలయంలో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వీటిని స్వీరించే బాధ్యతలను తీసుకోవాలన్నారు. వంద శాతం శౌచాలయాల వినియోగం సాధించేందుకు గ్రామాల్లో అవగాహన, ర్యాలీలు, గృహ సమీప చర్చలు చేపడతామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఎక్కడైనా పారిశుధ్యం లోపిస్తే వెంటనే పంచాయతీ అధికారులకు తెలియజేయాలని సూచించారు. పారిశుధ్య లోపం వల్ల దోమలు వృద్ధి చెంది, ప్రజలు రోగాలబారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు విద్యార్థులు, అన్నిశాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశుభ్రతపై తెలియజేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, ఏపీఓ రాజునాయక్, పంచాయతీ కార్యదర్శి రఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సోసైటి కార్యదర్శిని సస్పెండ్ చేయాలి



**పత్తికొండ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యదర్శిలను సస్పెండ్ చేయాలని రైతు సంఘం నాయకులు సిద్ధయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు అధికారులు మార్ట్‌గేజ్ రద్దు చేయడానికి రైతులు వస్తే ఒక్కొక్కరి నుండి రూ.500 నుండి రూ.1000ల వరకు డిమాండ్ చేస్తున్నారని, రైతులు తమ అప్పును చెల్లించినప్పుడు కూడా రద్దు పరచడం కోసం రావడంలేదని, వివిధ కారణాలు అంటూ రైతులను ఇబ్బందులు పెడుతున్న కార్యదర్శిలపై వెంటనే సంభంధిత ఉన్నతాధికారులు స్పంధించి వెంటనే వారిని సస్పెండ్ చేయాలని ఆయన కోరారు. పత్తికొండ సోసైటి పరిధిలో ఉన్న ఆరు సోసైటీలు అధికారులు రైతులపై నిర్లక్ష్యం వహిస్తున్నారని, రైతులను ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకొనక పోతే ఆంధోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# శ్రీసుంకులా పరమేశ్వరీ నవరాత్రుల ఉత్సవాలకు సిద్దం



**నందికొట్కూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** పట్టణంలో కొలిచే వారికి కొంగుబంగారంలా వెలసిన శ్రీసుంకులాపరమేశ్వరీ దేవి దసరా నవరాత్రోత్సవాలకు సర్వం సిద్దం చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ.సాయికుమార్ తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ నెల 22 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకాలు, అలాగే ప్రతి రోజు సాయంత్రం అమ్మవారు ప్రత్యేక అలంకరణతో పాటు శ్రీసూక్త విధానముగా అర్చన, శ్రీలలితా సహస్రనామ అర్చలు, కుంకుమార్చనలు జరుగుతాయని ఆయన తెలిపారు. 22వ తేదీ శ్రీబాలత్రిపుర సుందరిదేవిగా, 23న శ్రీగాయత్రిదేవిగా, 24న శ్రీఅన్నపూర్ణదేవిగా, 25న శ్రీకాత్యాయణిదేవి, 26న శ్రీమహాలక్ష్మీదేవిగా, 27న శ్రీలలితాత్రిపుర సుందరిదేవిగా, 28న శ్రీమహాచండిదేవి, 29న శ్రీసరస్వతిదేవిగా, 30న శ్రీధుర్గాదేవిగా, 1న శ్రీమహిషాసుర మర్ధనీదేవిగా భక్తులకు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శన మిస్తారని, ఆలయంలో తొలిసారిగా శరన్నవరాత్ర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది కావున భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఈఓ తెలిపారు. దసరా నవరాత్రోత్సవ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు.

# క్లీన్ గ్రీన్ కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలి



**మిడుతూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి జాకీర్‌హుస్సేన్, ఎంపిడివో దశరథరామయ్య, తహసిల్దార్ శ్రీనువాసులు తెలిపారు. శనివారం గ్రీన్ ఆంధ్రలో భాగంగా కార్యాలయాల పరిసరాలలో క్రీన్ అండ్ గ్రీన్ చేసి పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి కళ్యాణ్‌సింగ్, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం

– పాల్గొన్న మండల స్థాయి అధికారులు – ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు




**మంత్రాలయం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ప్రభుత్వ అధికారులు శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీఓ నూర్జహాన్, తహసీల్దార్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలందరూ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అధికారులు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని కోరారు. ఏఓ జీరాగణేష్, ఎంఈఓలు మొయినుద్దీన్, రాఘన్న, ఇన్‌చార్జి ఈఓఆర్‌డీ ఉపేంద్రరెడ్డి, ఐసీడీఎస్ అధికారులు, పాల్గొన్నారు.

# కలెక్టర్ పోగ్రామ్‌లో ప్రోటోకాల్ పాటించని అధికారులు

**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** స్వఛ్చాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని క్రిష్ణగిరి మండల జెడ్.పి.టి.సి కె.యి సుభాషిణి తెలిపారు. శనివారం రోజు మండల కేంద్రంలో స్వఛ్చాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిరి పాల్గోన్నారు. నాకు జెడ్.పి.సి.ఇ.ఓ యం.పి.డి.ఓ పిలిచారు. కాని ఇక్కడ వచ్చాక మహిళ కలెక్టర్ ఎదుటనే ఒక మహిళ అయిన నన్ను అవమానపరిచారన్నారు. సభ మీదకు పిలిచేటప్పుడు, మాట్లాడేటప్పుడు ప్రోటోకాల్ పాటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ రాష్ట్ర ఇన్‌చార్జి, జిల్లా అధ్యక్షుడిగా వంకదారు శ్రీనాథ్‌గుప్తా

– శ్రీనాథ్‌గుప్తా సేవలను గుర్తించిన బెంగళూరుకు చెందిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ

– హర్షం వ్యక్తం చేసిన అవోపా, వామ్ సభ్యులు – బాధ్యతగా పని చేస్తా; వంకదారు శ్రీనాథ్‌గుప్తా



**ఆదోనిలీగల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త;** కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ భారతదేశమంతటా అన్ని రాష్ట్రాలకు రాష్ట్ర ఇన్‌చార్జిలను నియమించింది. ఇందులో భాగంగా సంస్థ రాష్ట్ర ఇన్‌చార్జిగా మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులుగా ఆదోనికి చెందిన ప్రముఖ సంఘ సేవకర్త అయిన వంకదారు శ్రీనాథ్‌గుప్తాను నియమించింది. అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) మరియు వామ్ (ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ) ఆదోని పట్టణాధ్యక్షులుగా, లయన్స్ క్లబ్ కార్యదర్శిగా వంకదారు శ్రీనాథ్‌గుప్తా ఎన్నో సేవలు అందించారు. ఎన్నో రకాల ప్రజాహిత కార్యక్రమాలు చేశారు. ఆయన సేవలను గుర్తించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ ఫౌండర్, ముఖ్య కార్యనిర్వహణ అధికారి అయిన సోమలరాజు వంకదారు శ్రీనాథ్‌గుప్తాను నియమించారు. ఈ సందర్భంగా వంకదారు శ్రీనాథ్‌గుప్తా మాట్లాడుతూ తనను నియమించడం ఎంతో బాధ్యతాకరమైనదని, సంతోషగా ఉందన్నారు. ఆ సంస్థ ఎదుగుదలకు ప్రజాహిత కార్యక్రమాలు చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన అవోపా, వామ్, లయన్స్ క్లబ్ టీంకు ఎన్నో రకాల చేయూతనిచ్చి ముందుకు నడిపి తనను అభినందిచన పుర ప్రముఖులకు, బంధుమిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వంకదారు శ్రీనాథ్‌గుప్తా నియామకం పట్ల అవోపా, వామ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీనాథ్‌గుప్తా సేవలను ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ వారు గుర్తించి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు.

# బహుజన టైమ్స్ ఎండీ దుర్గాప్రసాద్‌కు అవార్డు

– అవార్డు అందుకోవడం పట్ల హర్షం



**ఆలూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త;** దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఎఫ్) సంస్థ 10వ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కాశాపోగు జాన్ చేతుల మీదుగా బహుజన టైమ్ ్స ఎండీ దుర్గాప్రసాద్ అవార్డును అందున్నారు. శుక్రవారం లక్డీకపూల్‌లోని హైదరాబాద్ రవీంద్రభారతిలో భారీ ఎత్తున జరిగిన 10వ రాష్ట్ర దళితుల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన టైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఎక్కడో మారుమూల ప్రాంతం నుంచి దళిత ఫోరం జర్నలిస్ట్ సంస్థ (డీజేఎఫ్) తనను గుర్తించి తనకు అవార్డు అందించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్, ప్రజాయుద్ధ నౌక గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతి సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇద్దరు బాలికలు మిస్సింగు



**నంద్యాల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రమైన నంద్యాల విజయనగరు కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కూతుర్లు మిసింగ్ అయ్యారని తాలూరు పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు పోలీసులు చెప్పారు. విజయ నగరు కాలనీకి చెందిన నరసమ్మ నే మహిళ కూతుర్లు అయిన స్వప్న 17 సంవత్సరాలు, నందిని 20 సంవత్సరాలు ఇద్దరు గత 17 రోజుల నుండి కనిపించడము లేదని అమె పోలీసుకు పిర్యాదు చేసినట్లు తాలూక పోలీసులు చెప్పారు.

# పంటనమోదు తప్పనిసరి



**కొత్తపల్లె, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ఈపంట నమోదు రైతులు రైతుసేవా కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం రైతులకు సూచించారు. శనివారం ఆమె మండల పరిధిలోని శివపురం గ్రామంలో ఈపంట నమోదు తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈపంట ద్వారానే ప్రభుత్వం నుంచి వచ్చేవివిధ పథకాలకు రైతులు అర్హులన్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రతిరైతుకు ఒక ఐడి నంబర్ వస్తుందని ఈ నంబర్ దా ్వరానే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఈపంట ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ ్బందికి సూచించారు. రైతు సేవా సిబ్బంది అరుణ్‌కుమార్ రైతులు పాల్గొన్నారు.

# ఓటిపి విదానమును రద్దు చేయండి



**నంద్యాల, సెప్టెంబరు 20, ప్రభాతవార్తప్రతినిధి :** రిజిస్టేషన్‌లో ఓటిపి విదానము రద్దు చేయాలని దస్తావేజు లేఖర్లు గత మూడు రోజులుగా నిరసన దీక్ష చేస్తున్నారు. కాని ప్రభుత్వం స్పదించడము లేదని స్టాంప్ అండ్ వెండర్సు అసోసియేషన్ అద్యక్ష, కార్యదర్శులు ఫరూక్, రమేష్ అన్నారు. దస్తావేజు లేఖర్లదీక్ష దర్నా మూడవ రోజుకు చేరుకుంది. యూనియన్ నాయకులుమాట్లాడుతూ తమ పనులకు స్వస్తి పలికి పెన్‌డైన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతము రిజిస్టేషన ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విదానములోని అదారు ఓటిపి మొబల్ ఓటిపి పిడియఫ్ సమస్యలు ప్రవేటుఅటెండెన్సు వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్టేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిస్కారించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెనే చేపడుతున్నారని వారు చెప్పారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు సమ్మె చేస్తామన్నారు. ఇందుకు పట్టణ గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సుబ్రమణ్యం, ప్రసాదు, బాష, అదినారాయణ రెడ్డి వుశేని, హబీబ్.నాగలక్ష్మిదేవి, సత్యం అస్లాం. ఖాజా పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

– ఐసిడిఎస్ పిడి లీలావతి



**రుద్రవరం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ పిడి లీలావతి సూచించారు. మండలకేంద్రమైన రుద్రవరంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 8వ రాష్ట్రీయ పోషణమాసం కార్యక్రమాన్ని శనివారం పిడి లీలావతి అధ్యక్షతన అంగన్‌వాడీ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ సమాజంలో జరిగే మార్పులను గమనిస్తూ మీ జీవితాలను మీరే కాపాడుకోవాలన్నారు. 18 సంవత్సరముల లోపు ఆడపిల్లలపై అత్యాచారానికి పాల్పడిన వారిపై పోక్సో చట్టం క్రింద 20 సంవత్సరాలు జైలుశిక్ష యావజ్జీవ కారాగారశిక్ష పడుతుందన్నారు. ఇలాంటి వాటిపై తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ సిబ్బంది ఇలాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ తేజోశ్వరి, ఎంపిడిఓ సుబ్రమణ్యం, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రదానోపాధ్యాయులు వెంకట రమణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రషీదాబేగం, సీనియర్ అసిస్టెంట్ షద్రక్‌బాబు, ఉపాధి హామీ సిసి సుబ్బన్న, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఉపాధ్యాయబృందం, పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతతో ప్రజల ఆరోగ్యం భద్రం : జిల్లా కలెక్టర్ సిరి

**: విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన బోజనం అందించాలి**

**క్రిష్ణగిరి, సెప్టెంబర్20, ప్రభాతవార్త :**
పచ్చదనం పరిశుభ్రతతో ప్రజల ఆరోగ్యం భద్రంగా ఉంటుందని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి అన్నారు. శనివారం రోజు మండలకేంద్రమైన క్రిష్ణగిరిలో నిర్వహించిన గ్రీ న్ ఆంధ్రప్రదేశ్ ర్యాలీలో ఆమె పాల్గోన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి గ్రామ ప్రధాన రహదారుల గుండా ర్యాలీలో స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్రపరిశుభ్రతపై స్లోగన్ ఇస్తూ ర్యా లీ నిర్వహించారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో 7శాతం మాత్రమే అటవీ విస్తీర్ణం ఉన్నదని దీనిని పెంచడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. పచ్చదనం పెంచడానికి 5వేల మొక్కలు నాటడానికి సిద్దం చేశామన్నారు. దీని వలన 50శాతం పచ్చదనం ఏర్పడుతుందన్నారు. పచ్చదనం పెరగడం వలన కాలుష్యం తగ్గుతుందన్నారు. ఆక్సి జన్ శాతం పెరుగు తుందన్నారు. రోగాల బారిన పడకుండ వాతావరణ సమతుల్యత పెరిగి విస్తారంగా సమృద్ధిగా వర్షాలు పడుతాయన్నారు. దీనివలన అన్ని ప్రాణులకు జీవ సమతుల్యం ఏర్పడుతుందాన్నరు . ప్రతి మనిషి విదిగా మొక్కలు నాటాలన్నారు. అలాగే మీఇండ్లను మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసర ప్రాంతాలు సరిగా లేకపోతే వివిధ రకాల వ్యాదుల బారిన పడుతారన్నారు. అదికారులు గ్రామాల్లో త్రాగునీటి , పారిశుద్యం, వైద్యంనకు అదిక ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. విధుల పట్ల ఎవరైన అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. రైతుల సమస్యల గురించి ఆమె అడిగి తెలు సుకున్నారు. ఉల్లి రైతుల ఇచ్చినట్లే టమోట వేసుకున్న రైతులకు న్యాయం చేయాలని పత్తికొండ మార్కెట్యార్డుచైర్మన్ యస్.కె నబిసాహెబ్ పత్తికొండ మార్కెట్యార్డులో ట మెటా రైతుల కష్టాలను ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. ఉల్లి రైతుల మాదిరిగానే టమెటా రైతులను నష్టపరిహారం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవాలన్నారు. గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలను సొంత భవనాలను ఏర్పాటు చేయ్యాలని కాంపౌండు వాలును, రైతులు పంట తోటలు కాపాడుకోవ దానికి పెన్సి ంగ్ను సబ్సి డితో ఇవ్వాలని కోరారు. రెవెన్యూ సమస్యలపై వారికి విన్నవించి రైతులకు త్వరిత గతిన పనులు కావడం లేదని ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం మద్యాహ్నం బోజనం పరిశీలించి



విద్యార్థులకు పోషక విలువలుతో కూడిన నాణ్యమైన బోజనం అందించాలని నిర్వహకులకు కలెక్టర్ ఆదేశించారు. విధ్యార్థుల తల్లిదండ్రుల పిలిపించి బోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొందమంది చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమంను చేపట్టి చిన్నారులకు దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయ, డి.ఆర్ .డి.ఒ పి.డి రమణారెడ్డి, ఆర్.డి.ఒ భరత్ నాయక్, డి.పి.ఒ భాస్కర్, ఇన్ఛార్జ్ యం.పి.డి. ఒరామస్వామి, పంచాయి తిరాజ్ ఏ.ఇ జాకీర్ హుస్సే న్, గ్రామసర్పంచు వరలక్ష్మి, మండల టి.డి.పి సీనియర్ నాయకులు మగ్రిశ్రీరాములు, టి.డి.పి అధ్యక్షుడు దామోదర్నాయుడు, కార్యదర్శి గురు స్వామి, అన్నిశాఖల అధికారులు పాల్గోన్నారు.

# విద్యతో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

**- ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సాహక చెక్కులు : కలెక్టర్ రాజకుమారిగణియా**

**నంద్యాల, సెప్టెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రభుత్వ సంక్షేమపాఠశాలలో చదివి నీట్ పరీక్షలో ఉత్తమర్యాంకులు సాధించిన ప్రణయ్బాబు, నితీష్నాయక్లను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టరు చాంబర్లోఓ మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సా హక చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నటేకూరులోని ఎపిఆర్జెసి స్కూల్లో పదవ తరగతి వరకు చదువుకుని, అనంతరం డా.బిఆర్ అంబేడ్కర్ ఐఐఐ మెడికల్ అకాడమిలో ఇంటర్కోర్సు తో పాటు నీట్ కోచింగ్ ద్వారా మెడికల్ సీట్లు సాధించార న్నారు. ప్రణయ్బాబుకు ఎస్వి మెడికల్ కళాశాల, నితీష్నాయక్కు అనంతపురం మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లు వచ్చాయన్నారు. మెడిసిన్ సీట్లు పొందిన తోటి విద్యార్థులు, సీనియర్ విద్యార్థులతో అన్యోన్యతతో మెలగి తల్లిదండ్రులు,



ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న క్లాసుల కోసం మెడిసిన్ పుస్తకాలు, అవసరమైన మెటరియల్ కోసం కలెక్టరేట్ రిజర్వు ఫండు నుంచి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ప్రోత్సా హక చెక్కులను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ ఐ.శ్రీదేవి, ప్రిన్సి పాల్ వేణుగోపాల్, ఫిజిక్స్ లెక్చరర్ ఉమామహేశ్వరప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు శక్తి యాప్..!

**: వాట్సప్ సేవల పై అవగాహన.**



**కర్నూలు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి :**
మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు మరియు శక్తి టీం బృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పి ఉపేంద్ర బాబు పర్యవేక్షణలో శక్తి టీం బృందాలు మహిళలకు, బాలికలకు పాఠశాల, కళాశాలలో విద్యార్థినిలకు శక్తి యాప్, సైబర్ నేరాలు ,డ్రగ్స్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఈరోజు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి టీం బృందాలు , ఈగల్ టీం పోలీసులు జన సంచారం ఉన్న ప్రాంతాలతో పాటు, పలు పాఠశాలల్లో విద్యార్థులకు డయల్ , 112, 1091, 1098, 181, 1930, శక్తి యాప్, మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. ఎక్కడైనా గంజాయి , డ్రగ్స్, మాదకద్రవ్యాల సేవించడం చూసినా విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు , మహిళలపై జరిగే నేరాల పై మరియు చట్టాల పై అవగాహన కల్పించారు.

## నెట్వర్క్ సెల్ టవర్ బ్యాటరీలు దొంగతనం

**హోళగుంద, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని జియో నెట్వర్క్ సెల్ టవర్ లోని బ్యాటరీలు దొంగలించిన సంఘటన చిన్నహ్యాట గ్రామంలో చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా సెల్ టవర్ టెక్నికల్ అసిస్టెంట్ శివ గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు శనివారం సెల్ టవర్ వద్ద గల సెల్ టవర్ రూము నందు 6 బ్యాటరీలను గుర్తుతెలియని దుండగులు దొంగలించినట్లు తెలిపారు. బ్యాటరీల విలువ దాదాపు రూ. 60000 రూపాయలు ఉంటుందన్నారు సెల్ టవర్ టెక్నికల్ అసిస్టెంట్ శివ హోళగుంద పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్సై దిలీప్ కుమార్ కర్నూలు క్లూస్ టీమ్ ను పిలిపించి సంఘటన స్థలం వద్ద వేలిముద్రలను సేకరించారు సెల్ టవర్ టెక్నికల్ అసిస్టెంట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దిలీప్ కుమార్ పేర్కొన్నారు

## ఆదివారం ఉల్లి వేలంపాట జరుగును.

**: వ్యవసాయ మార్కెట్ కమిటి,**
**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**
కర్నూలుకు 17351 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలు వచ్చినవనీ అందులో 10960.00 క్వింటాళ్ళు ఉల్లిగడ్డలు వ్యాపారస్థులు కొనుగోలు చేశారు. మరియు 1194.00 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలు మార్కెఫెడ్ వారు కొనుగోలు చేసి రాష్ట్రంలో ఉన్న వివిధ రైతు బజారులకు సరఫరా చేశారని, మిగిలిన 5197.00 క్వింటాళ్ళకు రెండవ విడత టెండర్ నిర్వహించగా మొత్తం ఉల్లిగడ్డలు వ్యాపారస్థులు కొనుగోలు చేశారని, ప్రస్తుతము మార్కెట్ యార్డు నందు మిగిలిపోయిన ఉల్లిగడ్డలు ఏమి లేవని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఆదేశముల మేరకు మార్కెఫెడ్ వారు కొనుగోలు చేసి మార్కెట్ యార్డు నందు ఉన్న ఉల్లిగడ్డలను తేది 21.09.2025న ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి 1 బస్తా (45 కేజీలు) రూ. 100/లకు మార్క్ ఫెడ్ వారి ద్వారా అమ్మబడుననీ. హోటళ్ళు, హాస్టళ్ళు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మరియు ఇతర వ్యాపారాకు నిర్వహించుకునే వారు, ఉల్లిగడ్డలు అవసరము ఉన్న వాళ్ళు నేరుగా గోదాం నెంబర్ 7 దగ్గర ఉల్లిగడ్డలు కొనుగోలు చేయగలరని మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి, ఆర్. జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**మంత్రాలయం, సెప్టెంబరు20, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండలం మాధవరం పోలీస్స్టేషన్ పరిధి లోని కొత్తరాంపురం గ్రామంలో ఓ రైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కొట్టాల వెంకటేశ్వర్రావు(60) అనే రైతు గత కొన్ని సంవత్సరాలుగా పొలాన్ని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నట్లు తెలిసింది. అయితే పొలాలు సరిగా పండకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలిసింది. దీనికితోడు తన ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో తమ ఒంట్లో ఉన్న క్రిమిసంహారక మందును సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న మాధవరం ఎస్ఐ విజయ్కుమార్ విచారణ చేపట్టారు. రైతు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# దేవరగట్టు... బన్ని ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి

**- ఆదోని సబ్కలెక్టర్ మౌర్యభరద్వాజ్**
**- ఈనెల 27 నుంచి ప్రారంభంకానున్న దేవరగట్టు బన్ని ఉత్స వాలు**
**ఆలూరు, సెప్టెంబరు20, ప్రభాతవార్త;**
రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాళమల్లేశ్వరస్వామి బన్ని ఉత్స వాలను ప్రతిఒక్కరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆదోని సబ్కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులతో ఈనెల 27 నుంచి ప్రారంభంకానున్న దేవరగట్టు బన్ని ఉత్స వాల సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే పోలీసుశాఖ, విద్యుత్శాఖ, వైద్యశాఖ అధికారులతో బన్ని ఉత్స వాలు ఏర్పాట్ల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్కలెక్టర్ మౌర్యభరద్వాజ్ మాట్లాడుతూ దేవరగట్టు బన్ని ఉత్స వాలు ప్రతి సంవత్స రం ఎంతోమంది భక్తులు, గ్రామస్తులు ఉత్సా హంగా పాల్గొనే సాంప్రదాయ కార్యక్రమం అని తెలిపారు. గతంలో బన్ని ఉత్స వాల్లో పెద్ద ఎత్తున గాయాలు సంభవించినప్పటికీ



అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదన్నారు. అయితే ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణనష్టం జరగకుండా గాయాల సంఖ్య కూడా తగ్గేలా అన్నిశాఖల అధికారుల సహకారంతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో బన్ని ఉత్స వాలపై అవగాహన సదస్సు లు, భద్రతా సూచనలు, శాంతియుత వాతావరణంలో పాల్గొనడంపై అవగాహన కల్పించాలన్నారు. వైద్య సదుపాయాలు, తాత్కాలిక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్ లు సిద్ధంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ బందోబస్తు, భక్తుల రాకపోకల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, రాత్రిపూట భద్రత కోసం ప్రత్యేక పోలీసులు మొహరించాలన్నారు. బన్ని ఉత్స వం ఒక సాంస్కృతిక ఉత్స వం మాత్రమేగాక ప్రజల ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. ప్రతిఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, భద్రతలు కాపాడేవిధంగా సహకరించాలన్నారు. గ్రామపెద్దలు, యువకులు ముందడుగు వేసి భద్రత చర్యలకు మద్దతు ఇవ్వాలని, అధికారులు మాత్రం ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఉత్స వం విజయవంతం జరిగేలా చూడాలని కోరారు. అంతకముందు దేవరగట్టు గ్రామం నుంచి కొత్తపేట రోడ్డు స్థల ప్రాంతాలను ఆయా శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీఓ విజయలలిత, హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మల్లికార్జునయ్య, విద్యుత్శాఖ ఏఈ ఓబుళమ్మ, వైద్యాధికారి న్యూటన్, డాక్టర్ బిందుమాధవి, ఆర్ఐ మహేష్, వీఆర్వోలు ప్రహ్లాద్, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి షఫీ, నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామపెద్దలు మల్లికార్జున, డాక్యానాయక్, నరసానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహానాల.. దొంగ అరెస్టు..!

**- రూ.5లక్షల విలువచేసే 4వాహనాలు స్వాదీనం**
**గోనెగండ్ల, సెప్టెంబరు, 20, ప్రభాతవార్త:**
గత కొంత కాలంగా పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన ద్విక్రచ వాహానాల దొంగను ఎట్టికేలకు గోనెగండ్ల పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఆ ద్విచక్రవాహానాల దొంగ దగ్గ ర నుంచి రూ.5లక్షల విలువ చేసే 4 ద్విచక్రవాహానాలను శనివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు విషయం గురించి గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బెళగల్ మండలం పోల్లుకల్లు గ్రామానికి చెందిన ఉప్పరి వీరేష్ పేద కుటుంబానికి చెందిన వాడు జేసీబీ డ్రైవర్గా పని చేస్తు జీవనం సాగించడమే గాక పని లేని సమయంలో కూలీపని చేస్తు జీవనం సాగించే వాడు. అయితే విలాసాలకు, మద్యం, జూదము, ఇతర దుర్వేశనాలకు ఉప్పరి వీరేష్ అలువాటుపడ్డాడు. జేసీబీ డ్రైవర్ పని వల్ల మరియూ కూలీ పనుల ద్వార వచ్చే సొమ్ము తన విలాసాలకు ఎంత మాత్రం సరిపోయేది కాదు. దీంతో సులువుగా డబ్బు సంపాధించి తాను విలాసంగా జీవనం సాగించాలనుకున్నాడు. ఈ కారణంగా మొదట్లో చిన్న చిన్న దొంగతనాలకు అలువాటు పడ్డాడు. అవికూడా తన కోర్కెలు తీర్చలేదు. సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ద్విచక్రవాహనా లకు దొంగలించి అమ్మకాలు జరపడం చాల సులువని గ్రహించి ద్విచక్రవాహానాలను దొంగలించడం తక్కువ ధరకు అమ్మకాలు చేయడం మొదలు పెట్టాడు., పథకం వేశాడు. దీంతో గత కొంత కాలంగా బస్టాండ్, దేవాలయాలు, ఇండ్లముందు, హోటళ్ల ముందు నిలిచిన ద్విచక్రవాహానాలను దొంగతనం చేయడం మొదలు పెట్టాడు. గత కొంత కాలంగా ద్విచక్రవాహానాలు దొంగతనం జరుగుతుండటం అలాగే 6-5-25న గొల్ల మధుశేఖర్ ,26-9-2024న చంద్రశేఖర్ గోనెగండ్ల పోలీస్ స్టేషన్లో తమ ద్విచక్రవాహనాలు చింతలాముని నల్లారెడ్డి స్వామి వారి దేవాలయం దగ్గ ర ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు తమ వాహానాలను దొంగలించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసు యంత్రాంగం ఎవరు ద్విచక్రవాహానాల దొంగతనంకు పాల్పడుతున్నారు. దొంగను పట్టు కునే ందుకు గాను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ తన బృందంతో విచారణ చేపట్టారు. అసలు దొంగ బెళగల్ మండలం



పోల్లుకల్లు గ్రామానికి చెందిన ఉప్పరి వీరేష్ గా గుర్తించారు. దీంతో కొన్ని రోజులుగా పోలీసులు దేగకన్ను వేసి అనుసరించారు. శనివారం పథకం ప్రకారం మాటు వేసి గాజులదిన్నె క్రాస్ రోడ్డు దగ్గర రూ.5 లక్షల విలువ చేసే 4 ద్విచక్రవాహానాలను రికవరీ చేయడమే గాక దొంగను పట్టుకోనుటలో చాకచక్యం చూపిన సీఐ విజయభాస్కర్, సిబ్బంది దేవారాజు, ఎన్టీ కుమార్, కార్తీక్, మద్దిలేటి, కృష్ణ నాయక్, మహేంద్ర, డీఎస్పీభార్గవి అభినందించారు. గత జూన్ 18న గోనెగండ్ల పోలీసులు రూ.35లక్షల విలువ చేసే 40 ద్విచక్రవాహానాలను పెద్దమరివీడు గ్రామంలో వాహానాల దొంగ ఇంట్లో స్వాధీనం చేసు కొని దొంగను పట్టుకొని అరెస్టు చేసిన సంఘటనను ప్రజలు మరువకు ముందే మరో ద్విచక్రవాహానాల దొంగను పోలీసులు పట్టుకున్నారు.

## నందికొట్కూరు మార్కెట్యార్డుమాజీ డైరెక్టర్ బండి జయరాజు కుటుంబ సభ్యుల పరమార్శ ..

**- నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య**
**పగిద్యాల, సెప్టంబరు 20, ప్రభాతవార్త :**
నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ముఖ్యఅనుచరుడు నందికొట్కూరు మార్కెట్యార్డు మాజీ డైరెక్టర్, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి మాజీ ఇన్చార్జ్ బండి జయరాజు కుటుంబసభ్యులను శనివారం సాయంత్రం నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య, నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మెన్ వీరం ప్రసాదరెడ్డి పరమార్శించారు. బండి జయరాజు మాతృమూర్తి పగిద్యాల సింగిల్విండో మాజీ డైరెక్టర్ బండి భాగ్యమ్మ ఆదివారం రాత్రి మృతి చెందినవిషయం విదితమే. దీంతో నంద్యాల జిల్లా పగిద్యాల మండలం నెహ్రూనగర్లోని బండి జయరాజు స్వగృహానికి వెళ్లిన మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య, మార్కెట్యార్డు చైర్మెన్



వీరం ప్రసాదరెడ్డి కీ.శే. బండి భాగ్యమ్మ చిత్రపటంవద్ద పుష్పగుచ్ఛం వుంచి నివాళ్ళుఅర్పించారు. బండి జయరాజు సోదరుడు అనంతపురం జిల్లా రిజిస్ట్రార్ బండి శ్రీనివాసులును పరార్శించికీ.శే. బండి భాగ్యమ్మమృతికి నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య, నందికొట్కూరు మార్కెట్యార్డు చైర్మెన్ వీరం ప్రసాదరెడ్డి సంతాపంతోపాటు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మండ్ల చంద్రమోహన్ నాయుడు, టిడిపి నాయకులు శ్రీనాథరెడ్డి, చాకలి రామస్వామి, గొల్ల వెంకటస్వామి, జల్లి శ్రీనివాసలు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి**



జుప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతతో పాటు పచ్చదనం పెంపు, చెత్తనిర్వ హణ, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కావాలని జాయింటు కలెక్టర్ జి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. శనివారం గోస్పాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జాయింటు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రతి గ్రామం, ప్రతికుటుంబం స్వచ్ఛత పట్ల చైతన్యంతో ముందుకు వస్తే రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడం సాధ్యమన్నారు. శుభ్రత కేవలం ప్రభుత్వ పథకం కాదని, ఇది ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచే ఉద్యమమని స్పష్టం చేశారు. చిన్నచర్యలతోనే పెద్దమార్పు సాధ్యమవుతుందని, పాఠశాలలు, గ్రామీణ వీధులు, ప్రజాస్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సా హంగా పాల్గొని స్వచ్ఛత ప్రమాణం చేశారు. అంతకు ముందు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు.

## పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**నందికొట్కూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు పర్యావవరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని మున్సి పల్ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. శనివారం పట్టణంలోని శ్లోకా పాఠశాలలో జరిగిన స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సి న భాధ్యత మనపై ఉందన్నారు. పాఠశాల పరిసరాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్రెడ్డి, డైరెక్టర్లు కవిత, శ్రీదేవి, అద్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ను కలిసిన ఆలూరు ఎమ్మెల్యే

**ఆలూరు, సెప్టెంబరు20, ప్రభాతవార్త;**



కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ సిరిని శనివారం కార్యాలయంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మర్యాదపూర్వకంగా కలిశారు. బుకే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలూరు నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్కు వివరించారు. ధణాపురం నుంచి హొళగుంద రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు వేసేలా చూడాలని కోరారు. హొళగుంద మండలంలోని ఎస్సీ హాస్టల్ను రీ ఓపెన్ చేయాలని, ఆలూరు నుంచి పెద్దహోతూరు వరకు రోడ్డు అధ్వానంగా మారిందని, బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆలూరు నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో దేవనకొండ జెడ్పీటీసీ కిట్టు ఉన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు.

**ఆదోని సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ బీటీ నాయుడును నియమించడంతో శనివారం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ఏపీ శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ గా నియమించడంతో శాసనమండలి సభ్యుల గౌరవాన్ని కాపాడేందుకు సమర్థవంతమైన విధానాలను అనుసరిస్తానని అన్నారు. టిడిపి పార్టీని నమ్ముకొని పార్టీ కోసం అహర్నిశలు పాటుపడితే కార్యకర్తలకు అందలమెక్కిచ్చే పార్టీ నని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకాలను అమలు చేస్తూ, ప్రజల నమ్మకంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు అయినా అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడమే ధ్యేయంగా పెట్టుకొని సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ నమ్ముకున్నందుకు రెండుసార్లు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి, రెండుసార్లు ఎంపీగా, రాష్ట్రస్థాయి పదవులను, కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించడం జరిగిందని గుర్తు చేసుకున్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం



**బనగానపల్లె, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః**
నందవరం దేవస్థానం నందు ఈనెల 22 నుంచి అక్టోబరు 2 వరకు వైభవంగా జరగనున్న శరన్నవరాత్రి మహోత్ సవాలకు శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్రెడ్డి వారి సతీమణి బీసీ ఇందిరారెడ్డిలకు ఆలయ అసిస్టె ంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్రెడ్డి, అర్చకులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఉత్స వాలకు ఆహ్వానించారు. ఈసందర్భంగా దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి వారికి సూచించారు.

## శరన్నవరాత్రుల మహోత్సవాలకు బీసీ రాజారెడ్డికి ఆహ్వానం



**బనగానపల్లె, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః**
నందవరం శ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో ఈనెల 22 నుంచి శరన్నవరాత్రుల మహోత్స వాలకు బీసీ రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించిన ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్రెడ్డి, ఆలయ అసిస్టె ంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు. జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా 22 నుంచి శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్ సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈమేరకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు శనివారం బీసీ రాజారెడ్డిని కలిసి నవశరన్నవరాత్రుల మహోత్ సవాల ఆహ్వానపత్రికను అందజేశారు ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్స వాలు ఆలయంలో ఘనంగా నిర్వహిస్తామని ఉత్స వాలకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి కరా ్నటక తదితర సుదూర ప్రాంతాల నుండి అమ ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనభాగ్యం కలిగించేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ స్వామి, టిడిపి నాయకులు ఎన్ లక్ష్మీరెడ్డి, బోయ వెంగన్నలు పాల్గొన్నారు.